ప్రజాశక్తి

మంగళవారం 7 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

దద్దరిల్లిన ధర్నా చౌక్‌లు

- నిర్బంధాలను అధిగమించి వచ్చిన అంగన్వాడీలు
- 'చలో డిల్లీ' విజయవంతానికి నేతల పిలుపు



విజయవాడలో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, విజయవాడ : అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన సోమవారం విజయవాడ, మచిలీపట్నంలలో ధర్నాలు నిర్వహించారు. విజయవాడ ధర్నా చౌక్, మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద జరిగిన ఈ ధర్నాల్లో వేలాది మంది అంగన్వాడీలు పాల్గొన్నారు. నిర్బంధాలను అధిగమించి వచ్చిన అంగన్‌వాడీలు, హెల్పర్లు చేసిన నినాదాలతో మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ధర్నా చౌక్ దద్దరిల్లింది. ధర్నాను భగ్నం చేయడానికి పోలీసులు విఫలయత్నం చేశారు. దీనిలో భాగంగానే యూనియన్ నేతల ఇళ్లకు పోలీసులు వెళ్లారు. ఇళ్ల వద్ద ఉన్నట్లు ఫొటోలు తీసుకున్నారు. గృహ నిర్బంధానికి ప్రయత్నించారు. సచివాలయ పోలీసులు సైతం తమ జాబ్ చార్ట్‌లో లేకపోయినా అంగన్‌వాడీలపై నిఘా ఉంచారు. గ్రామాల్లో అంగన్‌వాడీలు ఎక్కడికి వెళితే అక్కడికి వెళ్లారు. మొవ్వ, పామర్రు, ఉయ్యూరు, మచిలీపట్నం రూరల్ ప్రాజెక్టు నాయకులు విజయలక్ష్మి, ఉమారాణి, స్వర్ణలత, లక్ష్మిలను నిర్బంధించే ప్రయత్నం చేశారు. బంటుమిల్లి ప్రాంతం నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు వస్తున్న ఆటోలను మచిలీపట్నం రూరల్ మండలం పెదపట్నం వద్ద నిలిపి వేశారు. ఈ నిర్బంధాలను అధిగమించి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ధర్నా అనంతరం ఆర్‌డిఒ ఐ.కిషోర్‌కు వినతిపత్రం సమర్పించారు. అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. అలాగే విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగిన ధర్నాకు ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలోని వేలాది మంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తరలిరావడంతో ధర్నా చౌక్ కిక్కిరిసిపోయింది. స్థలం చాలక అనేక మంది చెట్ల కింద, పక్కన నిలబడాల్సి వచ్చింది. అంగన్వాడీలు తమ డిమాండ్లపై చేసిన నినాదాలతో ధర్నా చౌక్ (మిగతా 6లో)



మచిలీపట్నంలో జరిగిన భారీ ధర్నాలో నేతలు



మచిలీపట్నంలో అంగన్‌వాడీ కార్యకర్త ఇంటి వద్ద పోలీసుల కాపలా

బందరులో ఉద్రిక్తత

- వైసిపి కార్యాలయానికి స్థలం కేటాయింపుపై టిడిపి నిరసన
- కొల్లు అరెస్టు, స్టేషన్ బెయిల్‌పై విడుదల



మచిలీపట్నంలో టిడిపి కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : కోట్లాది రూపాయాల విలువచేసే ప్రభుత్వ భూమిని వైసిపి జిల్లా కార్యాలయానికి కేటాయించడాన్ని నిరసిస్తూ సోమవారం మచిలీపట్నంలో టిడిపి ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్తత నెలకొంది. కోట్లాది రూపాయల విలువ చేసే భూమిని వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు. జిల్లా కోర్టు సెంటర్లో కేటాయించిన వైసిపి కార్యాలయ స్థలాన్ని (మిగతా 6లో)

నా సహనాన్ని పరీక్షించొద్దు....తీవ్ర పరిణామాలుంటాయ్

- గృహ నిర్మాణాల సమీక్షలో కలెక్టర్ రంజిత్ బాషా తీవ్ర ఆగ్రహం
- ఆర్‌డిఒలపై అసహనం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : "నన్ను, నా సహనాన్ని పరీక్షించవద్దు..సమీక్షించి వదిలేస్తున్నారులే.. ఏమీ చేయరులే అనుకుంటే పొరపాటే.. ఒక్క సంతకంతో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు' అని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను హెచ్చరించారు. సోమవారం జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్‌తో కలిసి జిల్లాలో జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాల పురోగతి, సమస్యలపై మండలాల వారీగా ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలు, తహశీల్దార్లు, పంచాయతీరాజ్, హౌసింగ్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 8 నెలలుగా లేఅవుట్లు, గహ నిర్మాణంపై పురోగతి సాధించకుండా ఇప్పుడు (మిగతా 6లో)



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా



యూత్ ఫెస్ట్ ప్రారంభోత్సవంలో భాగంగా పతాకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

యూత్ ఫెస్ట్ పోటీలు ప్రారంభం

వార్త 4లో

టిడిపి గన్నవరం అభ్యర్థి పట్టాభి?

మారుతున్న రాజకీయ పరిణామాలు



ప్రజాశక్తి - గన్నవరం : తెలుగుదేశం పార్టీ గన్నవరం నియోజకవర్గ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి పేరు వినిపిస్తోంది. పార్టీ రాష్ట్ర కేంద్రంలో చురుగ్గా వ్యవహారాలు సాగిస్తున్న ఆయన అయితే గన్నవరం అభ్యర్థి అయితే బాగుంటుందనే చర్చ ఆ పార్టీ వర్గాల్లో సాగుతోంది. గన్నవరంలో టిడిపి అభ్యర్థిగా గెలిచి వైసిపి తీర్థం పుచ్చుకున్న వల్లభనేని వంశీమోహన్‌ను ఢీ కొట్టాలంటే సినీ హీరో, హిందూపురం ఎంఎల్‌ఎ నందమూరి బాలకష్ణ లేదా పట్టాభి లాంటి వారు పోటీలో ఉంచాలని చర్చ సాగుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు అధిష్టానం ఆలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గన్నవరం నుండి టిడిపి తరపున పోటీ చేసేందుకు ఎవరూ ముందుకు రావడంలేదు. ఎంఎల్‌సి బచ్చుల అర్జునుడు నియోజకవర్గ ఇన్చార్జిగా ఉంటూ పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే ఆయన అనారోగ్యం కారణంగా ఆస్పత్రి చికిత్స తీసుకుంటుండడంతో ఆ పార్టీకి అభ్యర్థి కరువయ్యాడు. పార్టీ అధినేత నారా చంద్రబాబు వద్దకు కొత్తగా ఎవరు వెళ్లినా గన్నవరం వెళ్లాలని చెబుతున్నా ఎవరికి వారు తమ వల్ల కాదని తప్పుకుంటున్నట్లు తెలిసింది. బచ్చుల అర్జునుడు ఆరోగ్యంగా ఉన్నప్పుడు గన్నవరం నుంచి తాను పోటీ చేస్తానని గంటాపథంగా చెప్పారు. అయితే గన్నవరంలో ఆయన వంశీని తట్టుకోలేరని, ఆయనను మార్చి ఆర్థికంగా బలవంతుడైన వ్యక్తిని రంగంలోకి దింపాలని పార్టీలో చాలామంది సీనియర్ నాయకులు చెబుతూ వస్తున్నారు. ఇదే విషయాన్ని చంద్రబాబు దష్టికి కూడా తీసుకెళ్లారు. అంతేగాక అర్జునుడు పార్టీలో అందరినీ కలుపుకుపోవడంలో విఫలమయ్యారని ఆ పార్టీకి చెందిన నేతలు చెబుతున్నారు. స్థానికంగా మండల స్థాయి నాయకులకు, ఆయనకు మధ్య సరిగా పొసగడంలేదని, ఈ నేపథ్యంలో గన్నవరం నుంచి కొత్త అభ్యర్థిని రంగంలోకి దించాలనే చర్చ ఆ పార్టీలో సాగుతోంది. అర్జునుడు స్థానంలో (మిగతా 6లో)

పులిచరణ్‌కు మంత్రి అభినందన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఢిల్లీలో జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని స్వగ్రామానికి వచ్చిన పులి చరణ్‌ను రాష్ట్ర మంత్రి



జోగి రమేష్ అభినందించారు. ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామానికి చెందిన పులి చరణ్ ఎన్‌సిసి డైరెక్టర్ రేట్ ఆంధ్ర మరియు తెలంగాణా యూనిట్ మచిలీపట్నం నుండి గణతంత్ర దినోత్సవ వేడుకలకు అర్హత పొందారు. వేడుకల అనంతరం స్వగ్రామానికి తిరిగి వచ్చిన చరణ్‌కు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.

మధుబాబుపై చర్యలు కోరుతూ ఫిర్యాదు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నల్లమోతు



మధుబాబుపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మైలవరం మండల వైసిపి నాయకులు సోమవారం ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ హౌస్ అధికారి శ్రీనుకు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే అనుచరులు బూడిదను తరలిస్తున్న విషయంలో విభేదించిన మధుబాబు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేయడంతో భగ్గుమన్న కృష్ణప్రసాద్ అభిమానులు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేసన్‌లో ఫిర్యాదు చేశారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ప్రయోజనాలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని రైతు సాధికారిక సంస్థ ఎన్‌ఎఫ్ఎంటి కె.నాగేశ్వరమ్మ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద ఎపిసిఎన్ఎఫ్ ప్రాజెక్టు సంస్థ వారు సోమవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన రహిత ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యకరమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికారిక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి విజయానికి కృషి చేయాలి : దేవదత్

ప్రజాశక్తి-ఎ.కొండూరు: రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కషి చేయాలని తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి శావల దేవదత్ కోరారు. సోమవారం మండలంలోని ఎ.కొండూరు పాలేటి నాగేశ్వరరావు మ్యాంగో మార్కెట్ యార్డులో మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కార్యకర్తల విస్తతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో మండల స్థాయిలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్.శ్రీనివాసరావు, మాజీ ఎఎంసి చైర్మన్ అలవాల రమేష్‌రెడ్డి, పిన్నమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: టిడ్కో ఇళ్లను వెంటనే ఇవ్వాలని, జగనన్న ఇళ్లకు రూ.ఐదు లక్షలు కేటాయించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో



తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్, జూనెబోయిన శ్రీనివాసరావు, అంబోజీ శివాజీ, అసదుల్లా, బోగ్యం నాగుల్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు కాసుల పేర బహూకరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాలయానికి సోమవారం కెపిహెచ్‌బి కాలనీ, హైదరాబాద్‌కు చెందిన నాదేళ్ళ సుధారాణి మరియు కుటుంబ సభ్యులు శ్రీ అమ్మవారి అలంకారం నిమిత్తం 178 గ్రాములు బరువు గల బంగారు కాసుల పేరను, అలాగే మరో దాత పటమటలంక, విజయవాడకు చెందిన చెన్నుపాటి కోటేశ్వరమ్మ 41 గ్రాములు బరువు గల బంగారు తామరపువ్వును ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ కె.వి.ఎస్ కోటేశ్వరరావుని కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు.

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ క్రమశిక్షణతో నిర్దిష్ట ప్రణాళిక రూపొందించుకొని ముందుకు సాగినప్పుడే పరీక్షల్లో ఉన్నత ఫలితాలు సాధించవచ్చని ఇందిరా గాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) ప్రాంతీయ కేంద్రం ఉప సంచాలకులు, మానసిక వికాస నిపుణులు డాక్టర్ బి ప్రసాద్ బాబు విద్యార్థులకు సూచించారు. సోమవారం పరీక్ష విధి విధానాలపై కొత్తపేటలోని ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీనివాసరావు సభా అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసాద్‌బాబు మాట్లాడుతూ తొలుత విద్యార్థులు పరీక్షలంటే భయాన్ని విడనాడాలన్నారు. పదవ తరగతి పరీక్షలకు మిగిలి ఉన్న రెండు నెలల కాలాన్ని ఉపాధ్యాయులు, నిపుణుల సూచనల మేరకు చక్కగా సద్వినియోగం



విద్యార్థులకు ప్రణాళికను వివరిస్తున్న ప్రసాద్‌బాబు

చేసుకోవాలని చెప్పారు. ఆయిల్ ఫుడ్‌కి దూరంగా ఉంటూ ప్రశాంత వాతావరణంలో విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రధానోపాధ్యాయులు జూపూడి ఆనంద కుమార్ పాల్గొన్నారు.

అదానీ సంస్థల్లో పెట్టుబడుల ప్రభావంపై నిష్పాక్షిక విచారణ

- ఎల్ఐసి పాలసీదారుల సొమ్ము భద్రం
- ఐసిఇయు, క్లాస్ 1, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ

అమెరికన్ షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ తీవ్ర విమర్శలతో ఒక నివేదికను ప్రచురించినప్పటి నుండి అదానీ సంస్థల్లో ఎల్ఐసి పెట్టుబడులు, కోట్లాదిమంది కష్టజీవుల పొదుపు మొత్తాలపై ప్రభావంపై నిజానిజాలను బయట పెట్టడానికి ప్రభుత్వం నిష్పాక్షిక విచారణకు ఆదేశించాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐసిఇయు) మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్, ఎల్ఐసి క్లాస్-1 ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఎన్ఎఫ్ఐఎఫ్‌డబ్ల్యుఐ) ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు, ఐసిఇయు మచిలీపట్నం డివిజన్ జాయింట్ సెక్రటరీ సిహెచ్.కళాధర్, ఉపాధ్యక్షులు ఎన్.ఎం.కె. ప్రసాద్, ఎస్‌కె.రహీముద్దీన్ కోరారు. అదానీ సంస్థల్లో ఎల్ఐసి పాలసీదారుల సొమ్ము భద్రంగానే ఉందని వారు సోమవారం ఒక ప్రటనలో పేర్కొన్నారు. ప్రభుత్వరంగ సంస్థలకు, ప్రజలకు, ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగే రీతిలో దేశంలోని ఏ పారిశ్రామిక గ్రూపునకు రాజకీయ దన్ను అందినా తాము వ్యతిరేకిస్తామని పేర్కొన్నారు. ఎల్ఐసి దీర్ఘకాలిక ఇన్వెస్టర్ అని, అది పాలసీదారుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే పెట్టుబడులపై నిర్ణయాలు తీసుకుంటుందని వారు పేర్కొన్నారు. ప్రత్యేకంగా పెట్టుబడుల వ్యవహారాలను చూడడానికి ఎల్ఐసిలో ఉన్న బోర్డు లోతైన పరిశీలన తర్వాతనే పెట్టుబడులపై నిర్ణయాలు తీసుకుంటుందని, అన్ని నిర్ణయాలు పార్లమెంట్ పరిశీలనకు, నియంత్రణ సంస్థల పర్యవేక్షణకు లోబడే ఉంటాయని తెలిపారు.

నాటుసారా తయారీదారుల అరెస్టు

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలోని విస్సన్నపేట మండలం తాతకుంట్ల, చంద్రుపట్ల తండాలలోని నాటు సారా తయారీదారులను సోమవారం అరెస్ట్ చేసి తిరువూరు కోర్టులో హాజరుపర్చినట్లు ఎన్‌ఫోర్సుమెంట్ సిఐ గురవయ్య తెలిపారు. ముసునూరు మండలం చక్కపల్లి గ్రామానికి చెందిన కొత్తగుండ్ల ప్రభాకరరావు నుండి 374 కిలోల బెల్లాన్ని, వాహనా న్ని, రెడ్డిగూడెం మండలం, సీతారాంపురం గ్రామానికి చెందిన బరోతు కుమార్ నుండి 180 కిలోల బెల్లం, మారుతీ కారును స్వాదిన పర్చుకొని వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. ఇరువుర్ని తిరువూరు కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించగా నూజి వీడు సబ్ జైలు కు తరలించినట్లు సిఐ పేర్కొన్నారు. సారా తయారీదారులకు బెల్లం సరఫరా చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



ఘనంగా జలబిందెల మహోత్సవం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా రెండో రోజైన సోమవారం జలబిందెల మహోత్సవం కన్నుల పండువగా సాగింది. ముందుగా ఆలయ పురోహితులు ఆంజనేయ శర్మ, వేద పండితులు కిరణ్ శర్మ లక్ష్మణ్ శర్మ దిలీప్ కుమార్ శర్మ, అర్చకులు రమణల ఆధ్వర్యంలో నూతనంగా తీసుకువచ్చిన ఐదు మట్టి కుండల్లో మున్నేరు జలాలను నింపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో ఆలయ కార్యనిర్వహణాధికారి లీలా కుమార్, చైర్మన్ చెన్న కేశవరావు పాల్గొన్నారు. అనంతరం ఆచార సంప్రదాయాలలో భాగంగా గ్రామానికి చెందిన ఐదు కులాలకు చెందిన కర్ల సతీష్ , సూరంపల్లి చైతన్య, వడ్లమూడి మధుసూదన్‌రావు, నల్లపునేని రామారావు, గజ్జి శివకృష్ణ ఈ జలబిందెలను శిరస్సుపై పెట్టుకోగా సిఐ నాగ మురళి, ఎస్ఐ, సిబ్బంది ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ కుమారి, తహసీల్దార్ లక్ష్మి కళ్యాణి పాల్గొన్నారు.

సిపిఎం సీనియర్ నాయకులు షేక్ జానీ మృతి

ప్రజాశక్తి-గంపలగూడెం: సిపిఎం సీనియర్ నాయకులు షేక్ జానీ (85) గుండెపోటుతో ఆదివారంర రాత్రి మృతిచెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. జానీ పార్టీ కార్యకర్తగా, ప్రజాశక్తి దినపత్రిక





ఏజెంటుగా కొనసాగారు. సోమవారం ఉదయం గంపలగూడెం సిపిఎం మండల కమిటీ మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించింది. సిపిఎం రాష్ట్ర కంట్రోల్ బోర్డ్ చైర్మన్ బి.ఆర్.తులసీరావు ఫోన్ ద్వారా జానీ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. గంపలగూడెం మండల కార్యదర్శి గువ్వల సీతారామరెడ్డి, సీనియర్ నాయకులు మీసాల రామారావు, జిల్లా నాయకులు చెరుకు వీరారెడ్డి, మండల కమిటీ సభ్యులు మీసాల గోపాలకృష్ణ, మల్లవరపు కుటుంబరావు, గంపలగూడెం మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి మద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, సి.అన్నదొరై, మీసాల గోపాలరావు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

ఇఇఎఫ్ఐ వర్కింగ్ కమిటీ సభ్యులుగా రాజు

ప్రజాశక్తి-విజయవాడ: ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఇఇఎఫ్ఐ) వర్కింగ్ కమిటీ సభ్యులుగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (యుఇఇయు) రాష్ట్ర కోశాధికారి, విజయవాడ నగరానికి



చెందిన లకనం రాజు ఎన్నికయ్యారు. ఇఇఎఫ్ఐ వర్కింగ్ కమిటీ సమావేశం మహారాష్ట్రలోని అమరావతి పట్టణంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఇఇఎఫ్ఐ వర్కింగ్ కమిటీ సభ్యులుగా లకనం రాజు ఎన్నికయినట్లు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సుదర్శన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజును యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ విజయవాడ టౌన్ డివిజన్, విజయవాడ రూరల్ డివిజన్, విజయవాడ సర్కిల్, డిస్కం నాయకులు జి కనకలింగేశ్వరరావు, పి అనిల్‌కుమార్, కె అంజయ్య, విబి బాలకోటేశ్వరరావు, డి వెంకటేశ్వరరావు, ఎంసిహెచ్ వీరాంజనేయులు, విటిపిఎస్ నాయకులు వాసుదేవన్, ఇతర సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

కాకతీయ అపోలోలో క్రిసాలిస్ డే

ప్రజాశక్తి-నందిగామ: క్రిసాలిస్ డే సందర్భంగా నందిగామ పట్టణంలోని కాకతీయ అపోలో విద్యా సంస్థలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కాకతీయ విద్యా సంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్ మాట్లాడుతూ 75వ భారత్ ఆజాదిక అమృత్ ఉత్సవంలో భాగంగా క్రిసాలిస్ డేను నిర్వహించామని, అందులో భాగంగా స్వచ్ భారత్, భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు సంబంధించిన పలు వస్త్రధారణలు భాషా విధానాలను, క్రీడలు, వివిధ కులాల పండుగలు, భరతనాట్యం, కూచిపూడి, మనిపుడి ఇలా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన సాంస్కతిక కార్యక్రమాలను విద్యార్థిని, విద్యార్థులతో నిర్వహించామని తెలిపారు.

ఎంఎల్‌సి దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణ రైతుపేట టిడిపి కార్యాలయం వద్ద తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. తంగిరాల సౌమ్యపై అరుణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు.



వరి పంటల పరిశీలన

ప్రజాశక్తి-తిరువూరు: మండలంలోని మల్లేల గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు జి.కెనడి, మండల వ్యవసాయ అధికారిని పద్మ రైతులతో కలిసి సోమవారం వరి పొలాలను పరిశీలించారు. వెదజల్లిన వరిలో కంటే నాట్లు వేసిన పొలాల్లో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని తెలిపారు. పసుపు గోధుమ వర్ణంలో ఉన్న రెక్కల పురుగులు ఆకు కొనలపై ఉదయం సమయంలో ఈ పురుగు కనిపిస్తుంటే కాండము తొలుచు పురుగు లక్షణాలు గా గుర్తించాలని అధికారులు రైతులకు వివరించారు. పురుగు గుడ్లు సముదాయం ఆకులపైన, కాండము పైన కనపడుతుందని చెప్పారు. పురుగులు కాండంలోనికి ప్రవేశించి గుజ్జుని తినడం వల్ల మొవ్వ ఎండిపోయి మొవ్వులు సులువుగా ఊడి వస్తాయని తెలిపారు.

'స్పందన'లో సత్వర న్యాయం : ఎస్‌పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ప్రజల సమస్యలు మన సమస్యలుగా భావించినప్పుడే సత్వర న్యాయం అందించగలమని జిల్లా ఎస్పీ పి. జాషువా అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం లోని స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందనలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదులను సోమవారం స్వయంగా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలకు న్యాయం కోరుతూ పోలీసులను ఆశ్రయిస్తారన్నారు. అలాంటి ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సత్వర న్యాయ అందించే దిశగా అడుగులు వేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

స్పందనలోని ఫిర్యాదులు : ఆస్తి కోసం తన కొడుకు దాడికి పాల్పడుతూ తన పేర రాయకుంటే ప్రాణాలు తీయడానికి సైతం వెనకాడనని బెదిరిస్తున్నాడని పెడనకు చెందిన వద్ధుడు సూర్య నారాయణ న్యాయం చేయాలంటూ ఫిర్యాదు చేశాడు. దుర్వ్యసనాలకు బానిసై తన భర్త అధిక కట్నం కొసం వేధింపులకు గురిచేస్తూ భౌతిక, శారీరిక దాడికి పాల్పడి గర్భస్రావంకు కరకుడయ్యాడని గన్నవరం నుండి నవీన అనే మహిళ ఫిర్యాదు చేసింది. సన్మార్గంలో నడిపించేలా సహాయం చేయమని ఎస్పీని కోరింది. మరణించిన తన భర్తకు వచ్చిన ఇన్సూరెన్స్ క్లైమ్స్ సంబంధించిన డబ్బులు, ఏటీఎం కార్డులు స్వాధీనం చేసుకొని అందులో ఉన్న నగదును ఖాళీ చేశారని, నకిలీ డాక్యుమెంట్స్ సష్టించి కూతురు పేరు ఉన్న ఆస్తిని రాయించుకున్నారని



పమిడిముక్కల నుండి నాగలక్ష్మి ఫిర్యాదు చేసింది. ఇంటికి సరిహద్దుదారులుగా ఉన్నవారు మా స్థలాన్ని ఆక్రమించుకుని దుర్భాషలాడుతూ ఇంటిలో ఉండ నివ్వటం లేదని న్యాయం చేయమని బంటుమిల్లి కి చెందిన నరేష్ ఫిర్యాదు చేశారు.

ఇళ్ల తొలగింపు అడ్డగింత



ఇల్ల తొలగింపున అడ్డుకుంటున్న స్థానిక మహిళలు

ప్రజాశక్తి-గుడివాడ : మాజీ మంత్రి కొడాలి నాని కల్యాణ మండపంకు అడ్డంకుగా ఉన్న ఇల్లు తొలగించాలని ఆదికారులు కనీసం నోటీసులు ఇవ్వకుండా ఇల్లు తొలగించడం దారుణమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం నాగవరపాడు-లింగవరం వెళ్ళే రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇళ్లను మున్సిపల్ అధికారులు, పోలీసుల సహాకారంతో తొలగింపు శ్రీకారం చుట్టారు. ఆక్కడ ఉన్న స్థానికులు దీనిపై ఎదురు తిరగడంతో ఆ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. తమకు స్థలాలు ఇచ్చి ఆక్రమణలు తొలగించాలని స్థానిక నివాసితులు మొరపెట్టుకున్న అధికారులు కనికరించకపోవడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. చేసేదిలేక తమ ఇళ్ళను కాపాడుకునేందుకు ప్రొక్లైన్‌కు అడ్డంగా మహిళలు కూర్చుడి కూల్చివేతలను ఆపాలని అధికారులను వేడుకున్నారు. ఈ ఇళ్ల విషయం తెలుసుకొని అక్కడకు టిడిపి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు బాధిత కుటుంబాలకు మద్దతుగా నిలబడి, కూల్చివేతలను అడ్డుకున్నారు. ఒకనోక దశలో టిడిపి శ్రేణులకు అధికారులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. పరిస్థితి అదుపుతప్పుతుండడంతో చేసేది లేక అధికారులు వెనిదిరిగారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు,టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు దాసు శ్యామ్, సయ్యద్ జాబీన్, షేక్ సర్కార్,షేక్ జానీషరీప్ పాల్గొన్నారు.



కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ డివిజన్ వైఎస్ఆర్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ 2023 కేలండర్, డైరీలను సోమవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ట్రెజరర్ సత్యనారాయణ, గుడివాడ డివిజన్ అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి గంటా విన్సెంట్, నాయకులు ఫణింద్ర, సీతయ్య, రాజేష్, గౌతమ్, ఎల్లారావు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంపటి సైమన్, బుచ్చిబాబు, తదితరుల పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు కోరుతూ స్పందనలో ఫిర్యాదు

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక ఎంపీడీఓ కార్యాలయ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ స్పందన కార్యక్రమంలో సోమవారం ఫిర్యాదు చేశారు. చల్లపల్లిలో 1992వ సంవత్సరంలో మండల పరిషత్ నిధులతో నిర్మించిన రాజీవ్ గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ 18 షాపులకు 2011 నుండి వేలం నిర్వహించనందున చల్లపల్లి మండల పరిషత్ ఆదాయం కోల్పో తున్నట్లు తెలిపారు. ఆ షాపులకు వేలం నిర్వహించని మండల పరిషత్ అధికారులపై క్రమశిక్షణా చర్యలను చేపట్టాలని, వెంటనే 18 షాపుల అద్దెలకు వేలం పెట్టాలని కలెక్టరుకు స్పందనలో విన్నవించారు.

వీరమ్మ తల్లి తిరునాళ్లు

ప్రజాశక్తి-ఉయ్యూరు : వీరమ్మతల్లి తిరునాళ్లకు భక్తుల రద్దీ పెరుగుతుంది. తిరునాళ్లలో ఏడవ రోజైన సోమవారం భక్తులు పెద్ద యెత్తున తరలివచ్చి అమ్మవారికి పసుపుకుంకుమ, వస్త్రాలు సమర్పించారు. మహిళలు పాల పొంగళ్లతో ఆలయ ప్రదిక్షణ చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. తిరునాళ్లకు తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణంలో పసుపుకుంకుమ, కొబ్బరికాయల స్టాల్స్ కిక్కిరిసాయి.

సెయింట్ జాన్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గన్నవరం : విద్యార్థులలోని సజనకు పదును పెడితే ఏ రంగంలోనైనా నైపుణ్యాన్ని సాధించటం సులభ సాధ్యమని అందుకే తమ విద్యా సంస్థల విద్యార్థులలోని ఆసక్తిని బాల్యం లోనే పసిగట్టి అయా రంగాల్లో శిక్షణ ఇవ్వడం మౌంట్ పోర్టు విద్యాసంస్థల ప్రత్యేకతని సెయింట్ జాన్స్ ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ కుమార్ అన్నారు. రంగోత్సవ్ సెల బ్రేషన్స్, మహారాష్ట్ర వారు నిర్వహించిన డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ , హాండ్ రైటింగ్ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను సాటి చెబుతూ డ్రాయింగ్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరిలో ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు పొందారని విద్యార్థుల అభినందన కార్యక్రమంలో సంతోష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా పోటీలో పాల్గొన్న విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు డి. శ్రీనివాసరావు ను అభినందించారు. సీనియర్ రెవ. బ్రదర్ జిమ్మీకురియేకోస్ ను పాఠశాల రెవ.బ్రదర్. భల్లాజోసఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్

మచ్చలపై అప్రమత్తత అవసరం

- జిల్లా టీబీ, లెప్రోసి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుష్మ

ప్రజాశక్తి- మచిలీపట్నం అర్బన్ : ఆడవారు, మగ వారిలో ఆకస్మికంగా, అనుమానంగాను శరీరంపై మచ్చల ఏర్పడితే పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా టీబీ, లెప్రోసి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుష్మ అన్నారు. తక్షణం పరీక్ష చేయించుకుని తగిన చికిత్స పొందాలన్నారు. జనవరి 30 న జాతీయ కుష్ఠ నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 15 రోజుల అవగాహన సదస్సులో భాగంగా సోమవారం స్థానిక లేడీ యంప్తల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్ఠ వ్యాధికి నివారణ చర్యలు ఉన్నాయని తెలిపారు. శరీరంపై మచ్చలు ఏర్పడి స్పర్శ లేనప్పుడు, చెమట పట్టినప్పుడు, తక్షణమే చర్మవ్యాధి నిపుణులతో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణు గోపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరినాథ్‌బాబు, హెల్త్ సూపర్వైజర్ సుభాషిని, ఏఎన్ఎం శ్యామ్ సుందరి పారామెడికల్ అధ్యాపకులు హిరన్మయ్, సాజిదా సుల్తానా, స్పందన, జ్యోతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సుష్మ



బాధితురాలికి మహిళా నేతల పరామర్శ

ప్రజాశక్తి - మొవ్వ : వెలుగు ఏపిఎం కె. సుబ్బారావు వేధింపులకు గురై మనోవేధనతో ఆసుపత్రి పాలైన బాధిత మహిళ జె.సునీతను టిడిపి అనుబంధ తెలుగు మహిళా విభాగం ప్రతినిధులు పరామర్శి ంచారు. మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ జె. సునీత పట్ల అదే కార్యాలయంలో పనిచేసే ఏపిఎం కె సుబ్బారావు అసభ్యంగా ప్రవర్తించి ,వేధింపులకు గురిచేశారన్న ఆరోపణలపై వెలుగు పిడి ఆదేశాలతో స్త్రీ నిధి ఏజిఎం జివి శ్యామలాదేవి విచారణ నిర్వహించారు.బాదితురాలు సునీత మనోవేదనతో తీవ్ర అస్వస్థతతో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కష్ణాజిల్లా పార్లమెంటు తెలుగు మహిళ అధికార ప్రతినిధి మైనేని ఇందిర, మొవ్వ మార్కెట్ యార్డ్ మాజీ ఉపాధ్యక్షురాలు మేకా తనూజ ,చాట్ల పున్నమ్మ సోమవారం పరామర్శించారు. అండగా ఉంటామని బాధితురాలికి హామీ ఇచ్చారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఉంగుటూరు

ఏలూరు రైల్వే స్టేషన్ పరిధిలో తేలప్రోలు రైల్వే గేట్ సమీపంలో వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఎండి సలీం (33) గుర్తు తెలియని రైలు బండి నుంచి జారిపడి మృతి చెందాడు. ఏలూరు రైల్వే ఎఎస్ఐ సైమన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మీటర్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ

జగనన్న కాలనీలో విద్యుత్ సరఫరా ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : జగనన్న కాలనీల్లో రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సౌకర్యాలు కల్పన వేగవంతం చేసినట్లు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు తెలిపారు. చల్లపల్లి జగనన్న కాలనీ విద్యుదీకరణ పనులు పూర్తి కాగా గహాలకు విద్యుత్తు సరఫరా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, వైసీపీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు ముఖ్య అతిధులుగా విచ్చేసి సోమవారం ప్రారంభించారు. ఈ కాలనీలో రూ.1.37 కోట్లతో 250 విద్యుత్ స్తంభాలు ఏడు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి 975 ప్లాట్లకు విద్యుత్తు కనెక్షన్లు ఉచితంగా ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈ పులి శివనాగేశ్వరరావు, సీనియర్ నాయకులు లక్ష్మీపురం ఎంపీటీసీ మోపిదేవి ద్వారకానాథ్ , చల్లపల్లి పి ఎస్ ఎస్ చైర్పర్సన్ పాగోలు నాగపో తురామారావు(ఫణి) అధికారులు, నాయకులు పాల్గొన్నారు

నేడు వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్సిటీ, ఆహార, పౌర సరఫరాల వినియోగదారుల వ్యవహారాల విభాగం,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సంయుక్త భాగస్వామ్యం మంగళవారం ఉదయం 10 గంటల 30 నిముషాలకు కష్ణా యూనివర్సిటీలో గల అల్లూరి సీతా రామరాజు ఆడిటోరియంలో 'కన్స్యూమర్ అవేర్నెస్‌పై ఒక రోజు కార్యశాల నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ డి. సూర్య చంద్ర రావు తెలిపారు. సామాన్య ప్రజానీకానికి, వినియోగదారులకు, కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ విద్యార్థులకు, పరిశోదకులకు ఉపయుక్తమైన ఈ కార్యశాల నందు అందరూ పాల్గొని వినియోగదారుల వ్యవహారాలు, హక్కులపై అవగాహన పెంపోందించికోవాలని డి. సూర్యచంద్రరావు కోరారు.

విఎంసి స్పందనకు 18 అర్జీలు

ప్రజాశక్తి-విజయవాడ: సమస్యల పరిష్కారానికి ప్రజల వద్ద నుంచి స్వీకరిస్తున్న అర్జీలను సత్వరమే పరిష్కరించడానికి అధికారులు



చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. విఎంసిలోని కమాండ్‌కంట్రోల్ రూమ్‌లో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించిన కమిషనర్, వాటి పరిష్కారానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగంనకు సంబందించిన 14 అర్జీలు, ఇంజనీరింగ్ రెండు, రెవెన్యూ రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (జనరల్) యం.శ్యామల, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ (అమత్) డా.కె.బి.ఎన్.ఎస్ లతా, సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, ఎస్.ఇ నరసింహ మూర్తి, మేనేజర్ బి.శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. సర్కిల్ కార్యాలయాలలో జరిగిన స్పందన కార్యక్రమంలో మూడు అర్జీలు వచ్చాయి.

ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-వత్సవాయి: ప్రతీ గ్రామానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో సిఎం జగన్ పని చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే



సామినేని ఉదయభాను అన్నారు. వత్సవాయి మండల పరిధిలో రూ. 18 లక్షలతో నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుత్తా వీరయ్య జ్ఞాపకార్థం చిరుమామిళ్ల రాంబాబు, విజయలక్ష్మి, గుత్తా రంగారావు శేషమణి సహకారంతో భవనం ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సీతమ్మ, జడ్పిటిసి యేసుపోగు దేవమణి, ఎంపీపీ చెంబెటి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు గాదేల రామారావు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు స్వాధీనం చేయాలని నిరసన

ప్రజాశక్తి-విజయవాడ: టిడ్కో గృహాలను లబ్దిదారులకు అందజేయాలని, జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న



రూ.1.80 లక్షల నుంచి రూ. ఐదు లక్షలకు పెంచాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఒక్క రూపాయి కట్టించుకుని టిడ్కో ఇళ్లు అందజేస్తామని హామి ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్లు అయినా ఇళ్లు ఇవ్వలేదన్నారు. టిడ్కో ఇళ్లను ఫిబ్రవరి 22వ తేదీలోపే స్వాధీనపర్చటానికి ప్రభుత్వం ప్రకటన చేయకుంటే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి దుర్గాభవాని, ఎఐటియుసి రాష్ట్ర డిప్యూటి కార్యదర్శి ఎం.వెంకటసుబ్బయ్య, సిపిఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

8న కెవికెలో సలహా సంఘ సమావేశం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: డాక్టర్ కెఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన ఉదయం పది గంటలకు ఖరీఫ్, రబీ 2023 సంవత్సరానికి శాస్త్రీయ సలహా సంఘ సమావేశం ఏర్పాటు చేసినట్లు గరికపాడు కేవీకే ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకట సుబ్బయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు 2022-23లో చేపట్టిన 2023-24 లో చేపట్టవలసిన ఖరీఫ్, రబీ వ్యవసాయ కార్యక్రమాల గురించి చర్చించి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఆమోదిస్తారని తెలిపారు.





షటిల్, క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

యూత్ ఫెస్ట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-సింగ్‌నగర్: విజయవాడ యూత్ ఫెస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ వరకు జరగనున్న యువజన సంబరాలు సోమవారం ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా క్రికెట్, షటిల్, కబడ్డీ, వాలీబాల్‌తో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో వెస్టర్న్, ఫోక్ డాన్స్ పోటీలు, బృందగానం, కోలాటం వంటి పోటీలను నిర్వహించచనున్నారు. సింగ్‌నగర్ ఎం.బి స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్‌ను బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్.విష్ణువర్ధన్, పారిశ్రామికవేత్త రమిశెట్టి కొండలరావు, ప్రముఖ న్యాయవాది సప్పా రమేష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఇటువంటి క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విజయవాడ యూత్ ఫెస్ట్ నిర్వాహకులు పి.కృష్ణ, జి.విజయప్రకాష్, నాగేశ్వరరావు మాట్లాడుతూ 24 టీమ్‌లు క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయని తెలిపారు. ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ. 15 వేలు, తతీయ బహుమతి రూ.10 వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నిజాముద్దీన్, నోహిత్ కృష్ణ, పీరు తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం షటిల్ పోటీలు నిర్వహించారు.



నైనవరంలోనే ఇళ్ల స్థలాలివ్వాలని వినతి

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: ప్రభుత్వం ఇచ్చిన జగనన్న ఇంటి స్థలాలు ఊరికి దూరంగా ఉన్నాయని, తమ గ్రామ పరిధిలోనే స్థలాలు ఇవ్వాలని పి.నైనవరం గ్రామస్తులు కోరారు. ఈ మేరకు సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం, వృత్తిదారుల సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావును కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో గ్రామానికి సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న పాతపాడు లేఔట్ లో ఇళ్లపట్టాలు ఇచ్చారని, పి.నైనవరంకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూముల్లో తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్, కౌలు రైతు సంఘం నాయకులు మాతంగి ఆంజనేయులు, వత్తిదారుల సంఘం నాయకులు సట్టు శ్రీనివాసరావు, ఎం నాగమల్లేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో రూ.85 వేల విలువైన నగదు బహుమతుల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు చాగంటి సాంబిరెడ్డి మాట్లాడుతూ నున్న హైస్కూల్ అభివద్ధికి, విద్యార్థులను విద్యాపరంగా ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావడం ముదావహమన్నారు. గతేడాది పదో తరగతిలో పాఠశాల విద్యార్థులు చలవాది తేజస్విని 577 మార్కులు, పామర్తి వెంకట తులసీ 575 మార్కులు సాధించి ట్రిపుల్ ఐటిలో సీటు సంపాదించారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుత పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దాతలు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఎంజె చంద్రశేఖర్ రాజు, వికెసి ప్రైడ్ చెప్పుల కంపెనీ ప్లాంట్ మేనేజర్ ఎ అభిషేమాన్, గుంటక నాగేశ్వరరెడ్డి, కామినేని కోటేశ్వరరావు, విజయానంద్, బొమ్మారెడ్డి లక్ష్మారెడ్డి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



'ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి'

ప్రజాశక్తి-విజయవాడరూరల్: ఉమ్మడి కృష్ణాజిల్లాలోనే మోడల్ లే అవుట్‌గా గుర్తింపు పొందిన నున్నలో జగనన్న ఇళ్ల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు దండు సుబ్రహ్మణ్యరాజు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు వినతి పత్రం అందజేశారు. నున్నలో విజయవాడ రూరల్ మండలం లోని ఆరు గ్రామాలకు చెందిన 4,200 మంది లబ్ధిదారులకు ఇల్లు కట్టించేందుకు ప్రభుత్వం ఓ ప్రజాప్రతినిధిని గుత్తేదారునిగా నియమించిదన్నారు. ఇల్లు మెరకకు మట్టి లేదని, వేలాది ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగడంలేదని కలెక్టర్ కు వివరించారు. ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రథమ చికిత్సపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడరూరల్: జాతీయ సేవా సమితి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో హదయశ్వాసకోశ పునరుజ్జీవన చర్యపై నున్న వికాస్‌లో అవగాహనా సదస్సు సోమవారం జరిగింది. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ డిస్ట్రిక్ట్ డిజాస్టర్ కోఆర్డినేటర్ రాధిక అశోక్ మాట్లాడుతూ సిపిఆర్ ప్రథమ చికిత్స ఆవశ్యకతను, సిపిఆర్‌ను ఎప్పుడు ఉపయోగించాలి, అదే విధంగా పిల్లలకు ఎలా ఉపయోగించాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ కోఆర్డినేటర్ శివయ్య, వికాస్ కళాశాల సెక్రటరీ ఎన్ సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ బి రమణ, జాతీయ సేవా సమితి కోఆర్డినేటర్స్ ఎన్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

వసంతపై అనుచిత వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాదు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నల్లమోతు మధుబాబును వెంటనే అరెస్టు చేయాలని వైసిపి రెడ్డిగూడెం మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు డిమాండ్ చేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధుబాబు ఎమ్మెల్యేపై లేనిపోని ఆరోపణలు చేయడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మధుబాబుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రెడ్డిగూడెం సర్పంచ్ మల్లాది రాణి, పిఏసిఎస్ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

సవాళ్లు... ప్రతి సవాళ్లు

ప్రజా సమస్యలు పట్టని అధికార, ప్రధాన ప్రతిపక్షాల నేతలు

ప్రజాశక్తి-కంచికచర్ల: సవాళ్లు... ప్రతి సవాళ్లతో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు రోడ్డెక్కుతున్నారు. ప్రధాన నేతలతో పాటు వారి అనుచరులు సైతం మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి ఆరోపణలు, ప్రత్యారోపణలు చేస్తుండటం నందిగామలో చర్చనీయాంశంగా మారింది. వ్యక్తిగత దూషణలకూ దిగుతున్నారు. వారం రోజుల క్రితం అర్ధరాత్రి సమయంలో నందిగామ మండలం అంబారుపేట వద్ద మునేరు నుండి నందిగామ మండల వైసిపి కన్వీనర్ నెలకుదుటి శివనాగేశ్వరరావు ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా అధికారులు అడ్డుచెప్పడంతో సిఎం జగన్, మైలవరం ఎమ్మెల్యే వసంతకృష్ణప్రసాద్ కుటుంబసభ్యులను నానా దుర్భషలాడాడు. తనకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అండదండలు ఉన్నాయని, వారి ప్రోద్భలంతోనే ఇసుక అక్రమ రవాణా చేస్తున్నానని చెప్పాడు. ఈ విషయం వైసిపి పెద్దలకు చేరడంతో రెండు రోజుల తర్వాత శివనాగేశ్వరరావు నందిగామలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి తనకు తెలియకుండానే అన్నానని, దానికి నైతిక బాధ్యత వహిస్తూ పార్టీ పదవికి రాజీనామా చేస్తున్నానని మొసలికన్నీరు కార్చారని ఆ పార్టీ నాయకులే విమర్శిస్తున్నారు. ఇదే సమయంలో నందిగామలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా అడ్డుకోవాల్సిన టిడిపి నాయకులు ముడుపులు తీసుకుంటున్నారని శివనాగేశ్వరరావు ఆరోపించారు. అక్కడ నుండి అవినీతిపై అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకుంటున్నారు.

ఆదివారం నందిగామలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యపై వ్యక్తిగతంగా తీవ్రమైన ఆరోపణలు చేశారు. దీనిపై ఆమె కూడా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై ప్రతి దాడికి దిగారు. సోమవారం రెండు పార్టీలకు చెందిన నాయకులు పోటాపోటీగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆరోపణలు చేసుకున్నారు. దీనిని గమనిస్తున్న ప్రజలు ఇరుపార్టీల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఉండి కూడా అభివృద్ధి జరగడంలేదని ప్రజలు అంటున్నారు. సుబాబుల్ రైతుల సమస్య నేటికీ పరిష్కారం కాలేదు. మూడు రాజధానుల నిర్ణయాన్ని సమర్థిస్తూ ఎమ్మెల్యే నందిగామ నుండి శ్రీశైలం వరకు పాదయాత్ర చేశారని, అధినేత మెప్పు కోసం పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే, సుబాబుల్ రైతులను కలుపుకొని నందిగామ నుండి అసెంబ్లీ వరకు పాదయాత్ర చేసి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవచ్చు కదా అని రైతులు అంటున్నారు.

నందిగామ ప్రాంతంలో పత్తి, మిర్చి పంట కొనే నాథుడు లేక, అమ్ముకుందామన్నా గిట్టుబాటు ధర లేక రైతులు లబోదిబోమంటున్నారు. ఈ సమస్యలు పాలకులకు పట్టటం లేదని రైతులు వాపోతున్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. కృష్ణానది, మున్నేరు తీర ప్రాంతం ఉన్నా వేసవి రాకముందే మంచినీటి సమస్య తలెత్తుతుంది. ఎత్తిపోతలు ఉన్నా వాటి నిర్వహణ బాధ్యత ప్రభుత్వం గాలికి వదిలేసింది. ఇసుక, గ్రావెల్, కంకర క్రషర్ల అక్రమాలకు పాల్పడుతున్న వారిని బెదిరించి కోట్లాది రూపాయలు దండుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నందిగామ, కంచికచర్ల రైతు బజార్లు దళారులకు అడ్డాగా మారాయని, ఎవరైనా రైతు పంట చేతికి వచ్చి రైతు బజార్‌కు తీసుకువస్తే అధికార పార్టీ నాయకులు ముప్పతిప్పలు పెడతారని రైతులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో అనేక సమస్యల్ని గాలికి వదిలి అవినీతి, అక్రమాలపై అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూ కాలం వెల్లదీస్తున్నారని, ఇకనైనా ప్రజా సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

డిపాజిట్‌దారులకు న్యాయం చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - గన్నవరం : ఆత్కూరు కోపరేటివ్ బ్యాంక్ లో జరిగిన డిపాజిట్లు గోల్మాల్ వ్యవహారంలో నష్టపోయిన బాధితులను తక్షణమే ఆదుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు టివిఎల్ లక్ష్మణస్వామి డిమాండ్ చేశారు. ఉంగుటూరు మండలం ఆత్కూరు కోపరేటివ్ బ్యాంకు ఎదుట డిపాజిట్ సొమ్ము పోగొట్టుకున్న బాధితులను ఆదుకోవాలని కోరుతూ గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఆందోళన శిబిరాన్ని సోమవారం సిపిఎం నాయకుల బందం పరిశీలించి మద్దతు తెలిపింది. లక్ష్మణ స్వామి మాట్లాడుతూ.. సొసైటీ లో పనిచేస్తున్న సిబ్బంది అవినీతి వల్ల 2.64 కోట్లు డిపాజిట్ సొమ్ము గోల్మాల్ అయ్యిందని చెప్పారు. సంఘ కార్యదర్శి మరొక మహిళా కలిసి ఈ సొమ్ము మొత్తం స్వాహా చేశారని ఉన్నతాధికారుల తనిఖీలు తేలిందన్నారు. కోపరేటివ్ డిఆర్ వచ్చి ఉన్నతాధికారులతో చర్చించామని త్వరలో బాధితులకు న్యాయం చేస్తామని చెప్పి వెళ్లారని, నెలరోజుల గడుస్తున్న ఇంతవరకు బాధితులకు న్యాయం జరగలేదన్నారు. డిపాజిట్ సొమ్ము పోయిందనే బాధతో షేక్ మౌలాలి, ముంతాజ్ బేగం, దుర్గారావు, ఏ. నాగమల్లేశ్వరి మతి చెందారని తెలిపారు. బాధ్యత కుటుంబాల్లో ఇంకా కొంతమంది మనోవేదనకు గురి అవుతూ తమ బాధలను చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారని చెప్పారు. బాధితులను ఆదుకోవడంలో కో-ఆపరేటివ్ బ్యాంకు ఉన్నతాధికారులు సరైన రీతిలో వ్యవహరించ కపోవడం బాధాకరమన్నారు. బ్యాంకు లో ఉన్న లాభాల నుంచి బాధితులకు పరిహారం చెల్లించవచ్చని డిఆర్ చెప్పిన ఇంతవరకు ఆ పని చేయడం లేదన్నారు. బాధితులు ఆందోళన చేస్తున్న ఎవ్వరూ పట్టించుకోక పోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రంగంలోకి దిగి బాధ్యత కుటుంబాలను ఆదుకోవడానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం గానీ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఉన్నతాధికారులు గాని స్పందించకుంటే తేలప్రోలు మెయిన్ బ్యాంకు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సిపిఎం ఉంగుటూరు



మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. 2.64 కోట్ల రూపాయలను తినేసిన సొసైటీ కార్యదర్శి, మరో మహిళా ఉద్యోగిని అరెస్టు చేసి వారి నుండి సొమ్ము రికవరీ చేయాలన్నారు. ఈ వ్యవహారంలో కో-ఆపరేటివ్ బ్యాంకు ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కించడం సరికాదన్నారు. బాధిత కుటుంబాలతో కలిపి ఆందోళన ఉధతం చేయకముందే అధికారులు స్పందిస్తే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న జెడ్‌పిటిసి

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-పమిడిముక్కల : మండలంలోని మేడూరు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పమిడిముక్కల జడ్పిటిసి ఏనుగ వెంకటరమణ కుమారి సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వైద్యం, విద్యకు అధిక ప్రాధాన్య ఇస్తోందన్నారు. నాడు-నేడు పనులతో పాఠశాలల రూపురేఖల మారా యన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు మస్తాన్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజ్ మేరీ, సిఆర్పి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వాడొద్దని విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం జాతీయ రహదారిపై ఎయిర్పోర్ట్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా భారీ ఫ్లెక్సీ ల హోర్డింగ్ ఏర్పాటు చేశారు. సోమవారం జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు ఫ్లెక్సీ హోల్డింగ్ ఏర్పాట్ లను డీఎస్పీ విజయ పాల్ పరిశీలించారు. గన్నవరం సీఐ కనకారావు, ఎస్సై లు శ్రీనివాస్, రమేష్ బాబు ఆధ్వర్యంలో జాతీయ రహదారి వెంట డ్రగ్స్ రహిత భారీ ఫ్లెక్సీల హోర్డింగ్ లు పెట్టారు.

కౌమార బాలికలు, గర్భిణులపై ప్రత్యేక దృష్టి

- స్పందనలో కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : కౌమార బాలికలు, గర్భిణీలపై ప్రత్యేక దృష్టి పెట్టి అనీమియా పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం స్పందన సమావేశపు మందిరంలో స్పందన కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. అధికారుల దృష్టికి వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపుతూ, తిరిగి ఒక అర్జీ కూడా రీఓపెన్ కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా జిల్లాలో ప్రతిచోట నిత్యం అనీమియా పరీక్షలు నిర్వహిస్తూనే ఉండాలన్నారు. ప్రత్యేకంగా కౌమార బాలికలు, గర్భిణీలపై దృష్టి పెట్టాలని, అనీమియా బాధితుల డేటాతో పాటు వారికి ఇచ్చిన ఐరన్ సప్లిమెంట్స్ వివరాలను ఆన్లైన్లో లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గహాలు మధ్యాహ్న భోజనం కూరగాయల మెనూలో



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

బీట్రూట్ను తప్పనిసరిగా చేర్చాలన్నారు. 25 మండలాల ప్రత్యేక అధికారులు జగనన్న లేఅవుట్లకు సంబంధించిన పురోగతిపై విధిగా నిత్యం రిపోర్టును సమర్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల సౌకర్యార్థం జిల్లాలో ప్రత్యేక ఆధార్ అప్డేట్ శిబిరాలను ఏర్పాటు చేశామని, మొబైల్ నెంబర్ అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్ (వేలిముద్ర నవీకరణ), డాక్యుమెంట్ అప్డేట్ వంటి సేవలు పొందేలా అధికారులు గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, బందరు ఆర్డీఓ ఐ.కిషోర్, ముడా వీసీ శివ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

నూతన జాబ్‌చార్టుపై హర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ : జీవో ఎంఎస్ నెంబర్ 02 ద్వారా ఇటీవల పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం జారీ చేసిన నూతన జాబు చార్టును క్లస్టర్ సిస్టం రద్దు తదితర అంశాలను స్వాగతిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఆది అశోక్ తెలిపారు. సోమవారం అవనిగడ్డలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి పంచాయతీకి ఒక సెక్రటరీ కేటాయింపు కోసం ప్రభుత్వం ఇప్పటికే ప్రక్రియ ప్రారంభించిందని, మరింత సమర్థవంతంగా పనిచేసి ముఖ్యమంత్రి ఆశయాలకు అభివద్ధి లక్ష్యాల సాధనకు తమ వంతు సహకారం అందిస్తామని అశోక్ తెలిపారు. గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులకు అధికారాలు బదలాయింపు, డిడిఓ అధికారాలు కల్పించడం ద్వారా గ్రామ సచివాలయ వ్యవస్థలో ఇన్చార్జి పాలన పోయి మరింత పారదర్శకమైన పరిపాలన అందుబాటులోకి రాబోతుందన్నారు.

ఆధార్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఆధార్ సేవల కోసం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ తో కలసి ప్రారంభించారు. అందిస్తున్న సేవలను కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మొబైల్ నంబర్ అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్ (వేలిముద్రల నవీకరణ, డాక్యుమెంట్ అప్డేట్ వంటి సేవల నిమిత్తం జిల్లాలో పలు చోట్ల ఆధార్ అప్డేట్ శిబిరాలను ఏర్పాటు చేశామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధార్ కార్డులోని సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు. డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, బందరు ఆర్డీవో ఐ.కిషోర్, డీఎల్ డీఓ సుబ్బారావు, డీఆర్డీఏ పీడీ ప్రసాద్ తదితరులు కలెక్టర్ తో పాటు ఉన్నారు.



సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి -మొవ్వ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాపీఠంలో ఎంపిఏ విద్యార్థులకు కూచిపూడి నాట్యంలో మూడవ సెమిస్టర్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. నాట్యశాస్త్రంలోని సిద్ధాంతము ,ప్రాయోగికములలో పరీక్షలు జరుగుతాయి. తొలిరోజు భారతీయ సంస్కృతి నత్య ప్రసస్తి పేపరును విద్యార్థులు పరీక్ష రాశారు. డాక్టర్ వేదాంతం వెంకట దుర్గాభవాని ఇన్విజిలేటర్ ,చీఫ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి వ్యవహరించారు. పద్దెనిమిది మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

15 నుండి దుర్గానాగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని దక్షిణ కాశీగా పేరుగాంచిన పెదకళ్ళేపల్లి గ్రామంలో స్వయంభువుగా కొలువుతీరిన శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 15 నుండి ప్రారంభమవుతాయని ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో చక్రధరరావు ఆధ్యర్యంలో వాల్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 15 వ తేదీ బుధవారం నుంచి 23 వ తేదీ గురువారంవరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి రోజైన 15 న ఉదయం శ్రీ స్వామి వారిని పెండ్లి కుమారుని చేయుట, రాత్రి రాజాధి రాజముపై గ్రామోత్సవం కార్యక్రమాలను నిర్వహిస్తారు.రెండవ రోజైన 16 న గురువారం నిత్య బలిహారణ, గ్రామోత్సవం నిర్వహిస్తారన్నారు. మూడవ రోజైన 17 వ తేదీన నిత్యబలిహారణ, రాత్రి శేష వాహనంపై గ్రామోత్సవం కార్యక్రమాలు 18న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామున 4 గంటల నుంచి శ్రీ స్వామి, అమ్మవార్ల దర్శనానికి అనుమతి ఇస్తారు. జగజ్యోతి, ఎదురుకోలు ఉత్సవం, శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం, నంది వాహనంపై స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. 19 వ తేదీ ఆదివారం రాత్రి రథోత్సవం.20 న వసంతోత్సవం, రాజాదిరాజముపై అలాగే గజవాహనముపై గ్రామోత్సవం జరుగుతుందన్నారు.21, 22, 23 తేదీలలో ద్వాదశ ప్రదక్షిణలు, పుష్పశయ్యాలంకత పవళింపు సేవ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో విష్ణుబట్ల రమణ, రమాకుమారి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

పన్నుల పెంపుతో రవాణా రంగం కుదేలు

- కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య

ప్రజాశక్తి-గుడివాడ : రోజు రోజుకి రోడ్డు టాక్స్‌లు పెంపు చేస్తూ, ఇన్సూరెన్స్, పెట్రోల్ డీజిల్ ధరల పెంపులతో రవాణా రంగాన్ని కుదేలు చేస్తుందని ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య డిమాండ్ చేశారు. గుడివాడ ఆటోనగర్ 5వ రోడ్డు లోని అడుసుమిల్లి శ్రీనివాస్ సైట్ లో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, లారీ ట్రాన్స్ పోర్ట్, ఓనర్స్ అసోసియేషన్, ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్, లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఈసదస్సుకు కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం పోలినాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ దేశ ఆర్థిక ప్రగతికి రవాణా రంగం మూల స్థంభం లాంటిదని అటువంటి రవాణా రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యల సుడిగుండంలోనికి నెట్టి వేస్తున్నాయన్నారు. అలాగే సరుకు దేశం నలుమూలలా రవాణా చేయడానికి ప్రధానంగా డ్రైవర్లు 24 గంటలు విశ్రాంతి లేకుండా కష్టపడుతున్నారు. రవాణా రంగంలో ఉన్న డ్రైవర్లకు క్లీనర్లకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాదంలో మరణించిన డ్రైవర్లు క్లీనర్లకు 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటోమొబైల్ రంగంలో పనిచేస్తున్నటువంటి వేలాది మంది కార్మికులకు ఆటోనగర్ నందు సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా ఆటోమొబైల్ రంగంలో పనిచేస్తున్న అన్ని సెక్షన్ల కార్మికులను కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేరాలని, ఆటోమొబైల్ రంగంలో ఉన్న వర్కర్లకు సబ్సిడి లోన్లు ఇవ్వాలని, మండల కేంద్రాలలో ఆటోనగర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లారీ యజమానులు కార్మికులు అందరూ ఏకమై ఐక్యంగా ఎదుర్కొని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో లారీ ఓనర్స్ ట్రాన్స్పోర్ట్ పోర్టర్స్ వెల్ఫేర్



మాట్లాడుతున్న జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య

అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి శ్రీనివాసరావు, కష్ణాజిల్లా ఆటోమొబైల్ అండ్ ఇండస్ట్రియల్ అధ్యక్షులు బొంతు వెంకటేశ్వరరావు, లారీ యజమానుల సంఘం అధ్యక్షులు గుత్తా శివరామకష్ణ, కార్యదర్శి దారపురెడ్డి ప్రసాద్, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ సి పి రెడ్డి, సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురారి రాజేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

అదనపు తరగతులకు శ్రీకారం

ప్రజాశక్తి - విజయవాడ : సూర్యారావు పేటలోని శ్రీకర్నాటి రాంమోహన రావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ త్రూ కమ్యునిటీ పార్టిసిపేషన్‌లో భాగంగా సోమవారం ఆంధ్ర లయోలా కాలేజీ వారి సహకారంతో 6, 7, 8 తరగతుల్లో చదువులో వెనుకబడిన విద్యార్థులకు పాఠశాల అనంతరం తరగతులు ర్విహించేందుకు ఉపక్రమించారు. ప్రతి రోజూ సాయంత్రం 4 నుండి 5గంటల వరకు కళాశాల విద్యార్థులతో రెమిడియల్ తరగతులు నిర్వహించేందుకు జరిగిన ప్రారంభోత్సవ సభలో ముఖ్యఅతిథిగా విజయవాడ నగర పాలక సంస్థ అడిషనల్ కమీషనర్ (జనరల్) వి. శ్యామల పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించండి

విజయవాడ : స్థానిక 14వ డివిజన్లో వాటర్ ట్యాంక్ నిర్మించి చాలా రోజులైందని, దీనిని వెంటనే ప్రారంభించాలని కోరుతూ సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో సిపిఎం నేతలు వినతి పత్రం సమర్పించారు. సిపిఎం నగర నాయకులు వి.గురుమూర్తి, డి.రవీంద్ర, డి.వరప్రసాద్, స్థానిక నాయ కులు కె.నాంచారయ్య, ఈశ్వరరావు తదితరులు వినతిపత్రం సమర్పిస్తూ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి రోడ్డు మధ్యలో గుంతలు తవ్వి అలాగే వదిలేశారని వివరించారు. దీంతో రోడ్డు అధ్వానంగా తయారైందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి కూడా అవకాశం లేకుండా ఉందని తెలిపారు. అందువల్ల ఈ రోడ్డుతోపాటు దళితవాడు, పుట్ట రోడ్డు తదితర రోడ్లను బాగుచేయాలని కోరారు.





గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జానీ పాషా ఆధ్వర్యంలో ఫెడరేషన్ ఎన్‌టిఆర్ జిల్లా నూతన సంవత్సర కేలండర్‌ను సోమవారం కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూపుర్ అజయ్, డిఆర్ఒ కె.మోహన్‌కుమార్, ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె.సుభాని, జిల్లా అధ్యక్షులు బి.పుల్లారావు, ఉపాధ్యక్షులు డి.గోపీచంద్, ఎస్‌కె.మెహబూబ్, విజయవాడ అధ్యక్షులు స్టాలిన్ చక్రవర్తి, అర్చన, రహీం, గోపాల్‌పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి



విజయవాడలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న ఆర్.లక్ష్మయ్య

దద్దరిల్లిన ధర్నా చౌక్‌లు

మారుమోగింది. అనంతరం ఎన్‌టిఆర్ కలెక్టర్ ఎస్.ఢిల్లీరావుకు వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ ఢిల్లీరావు స్పందిస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని అన్నారు.

విజయవాడలో జరిగిన ధర్నాలో సిఐటియు ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మయ్య, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.గజలక్ష్మి, ఎన్.సిహెచ్.సుప్రజ, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎ.కమల తదితరులు మాట్లాడారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం శ్రీనివాస్, ఎంజి.గోపాలం, సిహెచ్.సుధాకర్, ఎం.మధుకుమారి, పద్మ, ఎస్‌కె.ఖాజాబి, ఉమాదేవి, బి.కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. మచిలీపట్నంలో జరిగిన ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి.నరసింహారావు, యూనియన్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రమ, అధ్యక్షులు ఎం.నిర్మలజ్యోతి, నాయకులు సిహెచ్ నాంచారమ్మ, కె.ఉషారాణి, శివలీల, విజయలక్ష్మి తదితరులు మాట్లాడారు. ఎఐఐఇయు మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్, నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.గోపాలరావు, పంచాయతీరాజ్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. పోలినాయుడు, సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, బందరు పట్టణ కార్యదర్శి సిహెచ్.జయరావు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.



బందరులో జరిగిన ధర్నాలో వినతిపత్రం అందిస్తున్న అంగన్వాడీలు, యూనియన్ నేతలు

ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయండి : నేతల పిలుపు

ఈ ధర్నాల్లో నేతలు మాట్లాడుతూ కర్ణాటక, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల అంగన్‌వాడీల స్ఫూర్తితో ఉద్యమించాలని, అంగన్వాడీల సమస్యలపై ఏప్రిల్ 5న జరిగే 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్‌వాడీలకు అమలు చేయాలని కోరారు. పర్యవేక్షణ పేరుతో వారిపై వేధింపులను ఆపాలన్నారు. సీనియారిటీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని, సూపర్‌వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితిని 50 ఏళ్లకు పెంచాలని, ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలని డిమాండ్ చేశారు. 300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తించి వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, జాబ్ క్యాలెండర్ నిర్ణయించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఫేస్ యాప్ నిబంధనను తొలగించాలన్నారు. దశాబ్దాల తరబడి పని చేస్తున్న అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోగా, కనీసంగా రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యాలు కూడా అమలు చేయడంలేదని విమర్శించారు. నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలు, బిల్లులను చెల్లించాలని కోరారు. విద్యుత్ సౌకర్యం ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచాలని కోరారు.

టిడిపి గన్నవరం అభ్యర్థి పట్టాభి?

విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహనరావు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తదితరుల పేర్లను తెరపైకి తెస్తున్నారు. అయితే తాజా రాజకీయ పరిస్థితుల్లో వైసిపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్న పట్టాభిని గన్నవరం నుంచి రంగంలోకి దించాలని అధిష్టానం యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఆయన గన్నవరంలో టిడిపి నేతలతో సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రహస్యంగా కొన్ని ప్రైవేటు కార్యక్రమాల్లోనూ పాల్గొని వెళుతున్నట్లు సమాచారం. అనారోగ్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అర్జునుడు వ్యవహారం తేలిన తర్వాత పట్టాభి రంగంలోకి వస్తారని తెలిసింది. ఇటీవల 'సంకల్పసిద్ధి' సంస్థలో కోట్లాది రూపాయలు గోల్‌మాల్ అయిన వ్యవహారంలో వంశీ పాత్ర ఉందని పట్టాభి ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ వ్యాఖ్యలు చేసిన పట్టాభిపై వంశీ పరువునష్టం దావా వేసిన సంగతి తెలిసిందే.

యార్లగడ్డ పేరూ తెరపైకి !

మరోవైపు గన్నవరంలో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి వంశీ చేతిలో ఓటమిపాలైన యార్లగడ్డ వెంకట్రావును ఏదో ఒకరకంగా టిడిపి తరపున రంగంలోకితెచ్చేందుకు టిడిపి సీనియర్లు నాయకులు, బలమైన నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆయన అయితే టిడిపికి వాతావరణం అనుకూలంగా మారుతుందనే చర్చ టిడిపిలో జరుగుతోంది. ఇప్పటికే కమ్మ సామాజిక వర్గాన్ని వైసిపి లక్ష్యంగా చేసుకుందని, అందువల్ల యార్లగడ్డ కూడా వైసిపి తీరుపై ఆగ్రహంగా ఉన్నారని టిడిపి ప్రచారం చేస్తోంది. అయితే వైసిపిలోని వంశీ వ్యతిరేకవర్గం యార్లగడ్డ వెంకట్రావును స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని కోరుతున్నట్లు తెలిసింది. గతంలో ఇక్కడ ముద్దర బోయిన వెంకటేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన విషయాన్ని గుర్తుచేస్తున్నారు.

నా సహనాన్ని పరీక్షించొద్దు....తీవ్ర పరిణామాలుంటాయ్

మళ్లీ ప్రతిపాదనలు పంపుతారా అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ మండలాల్లో ఏం జరుగుతుందో తనకు అంతా తెలుసన్నారు. పని పద్ధతులు మార్చుకుంటారా లేదా అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ముఖ్యంగా చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి నాగాయలంక, కోడూరు మండలాల అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అలాగే లేఅవుట్ల అభివద్ధి పనుల్లో మూడు రెవెన్యూ డివిజన్ల అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహించారు. ఇకపై ఇలా ఉంటే ఊరుకునేది లేదని, అనుకున్న సమయానికి అనుకున్న లక్ష్యాలు సాధించేందుకు ప్రతి ఒక్క అధికారీ కషి చేయాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. తహశీల్దార్లు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలన్నారు. పంచాయతీరాజ్ ఎఇల పనితీరు ఏమీ బాగాలేదన్నారు. పనితీరు సరిగాలేని వారిని సస్పెండ్ చేస్తానని, వీరికి సంబంధించి నివేదిక సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ ఎస్ఇని ఆదేశించారు. ఎనిమిది నెలలుగా చిన్న లేఅవుట్లను కూడా మెరక చేయించలేకపోతున్నారా, సిగ్గుండాలి అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ కళ్ల ముందు నుండి టిప్పర్లు, ట్రాక్టర్లు మట్టితోలుతూ ఉంటాయి... మీకు మాత్రం లేఅవుట్లు మేరక చేయించడానికి మట్టి దొరకదు, దీనిపై దష్టిసారించమంటారా... విజిలెన్స్ విచారణ చేయించమంటారా... అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. మార్చి 23 ఉగాది నాటికి 16 వేల ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాల్సి ఉందన్నారు. వీటిలో ఇప్పటికే 10 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి మిగిలిన 6 వేల ఇళ్ల నిర్మాణాలను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 407 లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి అన్ని వసతులు అనుకూలంగా ఉన్నాయని, అధికారులు లబ్ధిదారులను ప్రోత్సహించి వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేవిధంగా కషి చేయాలని అన్నారు. ఇసుక, ఇనుము, ఇటుక వంటి మెటీరియల్ బిల్లుల మంజూరుకు నిధుల సమస్య లేదన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ జివి.సూర్యనారాయణ, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్‌డిఒలు ఐ.కిషోర్, పి.పద్మావతి, విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బందరులో ఉద్రిక్తత



కొల్లును పరామర్శిస్తున్న దేవినేని ఉమా

మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు కొనకళ్ల బుల్లయ్య మీడియాకు చూపే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఆందోళన చేస్తున్న వారిని చెదరకొట్టారు. కొల్లు, బుల్లయ్యతోపాటు పలువురు టిడిపి నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేశారు. అరెస్ట్ సమయంలో జరిగిన తోపులాటలో తెలుగు మహిళ కార్యదర్శి భూపతి త్రిపుర స్పహ కోల్పోయారు. దీంతో ఆమెను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అరెస్టు అనంతరం టిడిపి నేతలను గూడూరు, పెడన, బంటుమిల్లి పోలీసుస్టేషన్లకు తరలించారు. గూడూరు స్టేషన్లో ఉన్న కొల్లును టిడిపి నేత కాగిత కష్ణ ప్రసాద్, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తదితరులు పరామర్శించారు. కొల్లు రవీంద్రను వెంటనే విడుదల చేయాలని ఆందోళనకు దిగారు. దీంతో పోలీస్ స్టేషన్ వద్ద హైడ్రామా నెలకొంది. మధ్యాహ్నం నుండి రాత్రి పొద్దుపోయే వరకు ఆయనను స్టేషన్‌లోనే ఉంచారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే అభియోగంపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించి రెండో అదనపు న్యాయమూర్తి శ్రీవాణి కోర్టులో హాజరుపరిచారు. దీంతో న్యాయమూర్తి ఆయనకు రిమాండ్‌ను తిరస్కరించి స్టేషన్ బెయిల్ మంజూరు చేయాలని పోలీసులను ఆదేశించారు.

సమన్వయంతో జాతీయ రహదారి పనులు

- కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశం

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : జాతీయ రహదారి-16లోని పొట్టిపాడు నుంచి ఉయ్యూరు మీదుగా గుంటూరు వైపు కాజ వరకు 50 కిలోమీటర్లు జాతీయ రహదారి పనులను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో వివిధ శాఖల అధికారులతో ఆయన విజయవాడ తూర్పు, పశ్చిమ బైపాస్ నిర్మాణం జాతీయ రహదారి ఏర్పాటు విషయమై సమీక్షించారు. విజయవాడ తూర్పు వైపు నిర్మించాలనుకుంటున్న మరొక బైపాస్ కు అధికారులు 4 ప్రతిపాదనలు చేశారని చెబుతూ, ఇందులో గన్నవరం అవతల జాతీయ రహదారి-16లోని పొట్టిపాడు నుంచి గుంటూరు వైపు కాజ వరకు 50 కి.మీ. మేర ఉన్న ప్రతిపాదనపై ఆర్అండ్బి ఇంజినీర్లు ఆసక్తి చూపుతున్నారన్నారు. దీనికి మద్దూరు వద్ద కృష్ణా నదిపై వంతెన నిర్మించేలా ప్రణాళిక సైతం రూపొందించారన్నారు. మిగిలిన 3 ప్రతిపాదనలకంటే ఇది సరైనదనే అభిప్రాయాన్ని ఎన్ హెచ్ అధికారుల వద్ద వ్యక్తం చేశారని తెలిపారు. ఈ రహదారి నిర్మాణానికి రూ.1,200- నుంచి1,500 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేయడం జరిగిందని అధికారులు తెలిపారు. అలాగే



భూసేకరణకు రూ.400-500 కోట్లు అవసరం కాగా దీన్ని రాష్ట్రమే భరించాలని జాతీయ రహదారి అధికారి వివరించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో సీనరేజ్ ఫీజు, జీఎస్టీ మినహాయించాలని కేంద్రం కోరగా, దీనికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని సంబంధిత అధికారి చెప్పారు. కొత్త రహదారిలో సీనరేజ్, జీఎస్టీ తదితరాలన్నీ మినహాయిస్తే రూ.100 కోట్లు ఎన్ హెచ్ ఏ ఐ కలిసొస్తాయన్నారు. అయితే ఈ ప్రాజెక్టులో భూసేకరణ వ్యయం రూ.500 కోట్ల వరకు ఉండటంతో రాష్ట్రంలోని ఇతర ఎన్హెచ్ఎఐ ప్రాజెక్టుల్లో కూడా సీనరేజ్, జీఎస్టీ మినహాయింపుల నివ్వాలని కేంద్రం కోరుతున్నట్లు తెలిసింది. ఈ అంశాన్ని రాష్ట్రం పరిశీలిస్తోందన్నారు. ఈ బైపాస్ కోల్కతా నుండి చెన్నైకి ప్రయాణ సమయాన్ని తగ్గించడానికి ఎన్ హెచ్-16 లో విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ట్రాఫిక్‌ను వేగంగా, సురక్షితమైన తరలించడానికి ప్రతిపాదించబడిందని తెలిపారు. ఇది ఎన్ హెచ్-65 వివిధ రాష్ట్ర, జాతీయ రోడ్లను కూడా కలుపుతుందని తెలిపారు. ప్రతిపాదిత బైపాస్ అలైన్‌మెంట్ పొట్టిపాడు గ్రామం (టోల్ ప్లాజా దగ్గర) నుండి ప్రారంభమై, కృష్ణా, గుంటూరు జిల్లాల గుండా గుంటూరు సమీపంలోని చినకాకాని గ్రామం సమీపంలో ఎన్ హెచ్-16 లో ముగుస్తుందన్నారు. మొత్తం 49 కిలోమీటర్ల .270 మీటర్లు పొడవు గల ఈ మార్గంలో దాదాపు 29 కిలో మీటర్ల 500 మీటర్లు (సుమారు) కృష్ణా జిల్లా గుండా అలాగే 19 కిలోమీటర్లు 770 మీటర్లు (సుమారు) గుంటూరు జిల్లా గుండా వెళుతోందని తెలిపారు. కృష్ణాజిల్లాలో ఉంగుటూరు, గన్నవరం, కంకిపాడు, తోట్లవల్లూరు, పెనమలూరు, ఉయ్యూరుతో కలిపి మొత్తం ఆరు మండలాలు కాగా, అలాగే గుంటూరు జిల్లాలో కొల్లిపర, దుగ్గిరాల, మంగళగిరి, తాడేపల్లి 4 మండలాలు ఉన్నాయన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, మచిలీపట్నం ఆర్డిఓ ఐ. కిషోర్, గుడివాడ ఆర్డీవో పద్మావతి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్, ధ్రువ కన్సల్టెన్సీ ఉద్యోగులు, సర్వే, ఫారెస్ట్, రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్, జాతీయ రోడ్లు భవనాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి-గుడివాడ : కుంటి సాకులతో సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మోసపూరిత రాజకీయాలు చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. సోమవారం టిడిపి ఆధ్వర్యంలో స్థానిక 9వ వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి రావి ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వీధికి వెళ్ళిన ప్రజలు సమస్యలతో స్వాగతం పలుకుతున్నారని, రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడెందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, తెలుగు మహిళా పట్టణ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు పడాల్ర సాంబయ్య, షయ్యద్ జబీన్, నీరుడు సురేష్, తదితరులు, పాల్గొన్నారు.



ప్రజలకు ప్రభుత్వ చేస్తున్న మోసలను తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే రావి



రోటరీ అసిస్టెంట్ గవర్నర్‌గా అనీస్ నియామకం

ప్రజాశక్తి-ఉయ్యూరు : రోటరీ జిల్లా 3020 అసిస్టెంట్ గవర్నర్గా సయ్యద్ అనీస్ నియమితులయ్యారు. నర్సీపట్నంలో ఆదివారం ఏర్పాటుచేసిన అసిస్టెంట్ గవర్నర్ల శిక్షణా శిబిరంలో జిల్లా గవర్నర్ ఆర్వీ సుబ్బారావు అనీసు నియామకపత్రం అందజేశారు. క్లబ్ సభ్యుల సహాయ సవాకారాలతో ఉయ్యూరు, గుడివాడ, మచిలీపట్నం, చల్లపల్లి క్లబ్లకు జిల్లా స్థాయిలో వివిధ సామాజిక కార్యక్రమాలు చేపట్టి 2023-2024 సంవత్సరానికి ప్రకటించిన క్రియేట్ హోప్ ఇన్ ద వరల్డ్ నినాదానికి అనుగుణంగా ప్రజలకు మరింత చేరువయ్యేలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అనీస్ ఈసందర్భంగా తెలిపారు. ఉయ్యూరు క్లబ్ కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, అధ్యక్షునిగా గతంలో వివిధ స్థాయిల్లో పనిచేసిన అనీస్ పలు ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

అధిక చార్జీల వసూలు చేసే ఏజెన్సీలపై కఠిన చర్యలు

- కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : రవాణా చార్జీల పేరుతో అధిక వసూళ్లకు పాల్పడే లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ) ఏజెన్సీ, డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని సోమవారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా హెచ్చరించారు. నిబంధనల మేరకు కాకుండా రీఫిల్ గ్యాస్ సిలెండర్ల కస్టమర్ల నుండి రవాణా పేరుతో అధిక వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు తనిఖీలు నిర్వహించి అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 5 కిలోమీటర్ల లోపు వరకు ఉచిత డెలివరీ చార్జీలు, 5 నుంచి 15 కిలోమీటర్ల వరకు రూ.20, 15 పైబడిన కిలో మీటర్లు కలిగిన దూరాలకు రూ.30 చొప్పున మాత్రమే ఒక సిలెండరుకు చార్జీలు వసూలు చేయాల్సి ఉందని, అంతకు మించి ఎల్పీజీ కస్టమర్ల నుంచి వసూళ్లకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

పామర్రు ఇన్చార్జి తహశీల్దారుగా నాగభూషణం

ప్రజాశక్తి-పెదపారుపూడి: పామర్రు మండల తహసీల్దార్ వి.వి భరత్ రెడ్డి 10రోజులు వ్యక్తి గత సెలవు పై వెళ్లడం తో ఇంచార్జిగా పెదపారుపూడి తహసీల్దార్ వి. నాగభూషణంకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ నెల 17వరకు అయన ఇంచార్జి గా కొనసాగుతారు.

ధ్వంసం చేసిన క్రీడా మైదానాన్ని బాగు చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : సీఎం సభ పేరుతో వైసిపి నాయకులు ధ్వంసం చేసిన క్రీడా ప్రాంగణాన్ని బాగు చేయరా అంటూ తెలుగుదేశం నాయకులు ప్రశ్నించారు. అవనిగడ్డ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత ఏడాది అక్టోబర్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాక సందర్భంగా క్రీడా ప్రాంగణాన్ని బేబీ చిప్స్ పోసి బురద లేకుండా సభకు అనుకూలంగా తయారు చేశారు. అనంతరం తిరిగి దాన్ని ఎటువంటి మరమ్మత్తులు చేయకపోవడంతో క్రీడ మైదానం విద్యార్థులు ఆడుకోవటానికి గాని ఇతర ఏ క్రీడ అవసరాలకు ఉపయోగపడకుండా తయారయింది. దీనితో సోమవారం టిడిపి నాయకులు తేడా మైదానాన్ని సందర్శించి విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వచ్చి నాలుగు నెలలు అవుతున్న ఇంతవరకు క్రీడ మైదానాన్ని పునర్ నిర్మించకపోవడంతో విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపకపోగా ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పోలీసు ఉద్యోగాలకు సంబంధించి రాష్ట్ర నలుమూలల నుంచి అవనిగడ్డ కు వచ్చి శిక్షణ పొందేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పచ్చటి గడ్డితో కనిపించాల్సిన క్రీడా ప్రాంగణం నేడు కంకర రాళ్లతో దర్శనమిస్తుంది అన్నారు. అందువల్ల ప్రభుత్వ పెద్దలు క్రీడాకారులు నిరుద్యోగుల సమస్యను గుర్తించి కళాశాల క్రీడామైదానాన్ని మట్టి లేదా గ్రావెల్ తోలించి పునర్మించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కొల్లూరి వెంకటేశ్వరరావు బం డే రాఘవ కర్ర సుధాకర్ బచ్చు రఘునాథ్ బర్మా శ్రీనివాసరావు ఎలవర్తి చిన్న షేక్ బాబావాలి భోగి రెడ్డి బుజ్జి మొగల్ మురాద్ మెగావత్ గోపి రేపల్లె అంకినీడు పాల్గొన్నారు.



క్రీడామైదానాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

ఆర్‌బికెల్లో గోనే సంచులు అందుబాటులో ఉంచాలి

ప్రజాశక్తి-మొవ్వ : ధాన్యం తరలించేందుకు అవసరమైన గోనే సంచులను అన్ని రైతుభరోసా కేంద్రాలలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని ఏపి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మొవ్వ మండల పరిధిలోని మొవ్వ, మొవ్వపాలెం, వేములమడ,కోసూరు గ్రామాలలోని ఆర్బీకేలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్బికే సిబ్బందిని వివరాలడిగి తెలుసుకుని క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ,వ్యయప్రయాసలను వివరించారు. కుప్పలు నూర్చి గోనె సంచులు లేక కల్లాల్లోనే రైతులు రోజుల తరబడి నిద్రచేయడం సిగ్గుచేటన్నారు. ఆరుగాలం కష్టించి పంటపండించిన వరిరైతులు ధాన్యాన్ని అమ్ముకునేందుకు విసిగివేసారి విధిలేని పరిస్థితులలో మిల్లర్లను ఆశ్రయించి నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్బికేలలో సరిపడినన్ని గోనె సంచులు రైతులకు అందుబాటులో ఉంచితే వరి రైతుల పరిస్థితి కొంతైనా మెరుగుపడేదన్నారు. దిగుబడి అంచనాలు రూపొందించిన అధికారులు ఆ మేరకు గోనే సంచులు సిద్ధంచేయకపోవటమలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను గుర్తించి అధికారులు రైతు సమస్యలను పరిష్కరించాలని నారాయణరావు కోరారు.

ఇంటికి నిప్పుపెట్టిన దుండగులు



ప్రజాశక్తి-కోడూరు : ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి గుర్తుతెలియని దుండగులు ఇంటికే నిప్పు పెట్టిన సంఘటన కోడూరు మండలం వి.కొత్తపాలెం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మద్ది నిర్మల ఇటీవల నూతన ఇంటిని నిర్మించుకుంది. ఆదివారం పని నిమిత్తం గుంటూరుకు వెళ్ళింది. దీంతో ఇదే అదునుగా భావించిన గుర్తుతెలియ దుండగులు నిర్మల ఇంటి ద్వారం పై పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. ఈ ఘటనలో ఇంట్లోనే విలువైన గహోపకరణాలు దగ్ధమవడంతో పాటు విలువైన పత్రాలు కూడా కాలిపోయాయని బాధితులు వాపోయారు. ప్రమాదంలో సుమారు మూడు లక్షల మేర ఆస్తి నష్టం సంబంధించిన తెలిపింది. తన ఇంటికి నిప్పు పెట్టిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.



సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల సమావేశం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల స్థాయి గ్రామ సచివాలయ, గహ సారథుల శిక్షణ, సమావేశాన్ని మోపిదేవిలో నిర్వహించారు. గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకురాలు పిల్లంగోళ్ల శ్రీ లక్ష్మి లు పాల్గొన్నారు. కన్వీనర్ లు, గహ సారథులకు ఈ సందర్భంగా రమేష్ బాబు, శ్రీ లక్ష్మిలు దిశానిర్దేశం చేశారు. గ్రామ సచివాలయ కన్వీనర్ లకు సింహాద్రి రమేష్, శ్రీ లక్ష్మి లు ఇంటింటికి తిరగటానికి అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు లతో పాటు సర్పంచ్ లు, యం.పి.టి.సి లు, పి.ఏ.సి.యస్ ల ఛైర్ పర్సన్ లు, గ్రామ పార్టీ కన్వీనర్ లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



గుర్తింపు పత్రాలను నూతన కమిటీకి అందజేస్తున్న రజనీష్

ఎపి స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్‌కు 'కాయ్' గుర్తింపు

ప్రజాశక్తి-భవానీపురం: ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్‌కు తమ అనుబంధ సంఘంగా గుర్తింపు ఇస్తున్నట్లు కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా (కాయ్) జనరల్ సెక్రెటరీ షిహాన్ రజనీష్ చౌదరి చెప్పారు. ఈ మేరకు అనుబంధ గుర్తింపు పత్రాలను ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ చైర్మన్ యు. బ్రహ్మానందం, ప్రెసిడెంట్ జె. విజయ్ కుమార్, జనరల్ సెక్రెటరీ జె. శ్రీనివాసులు, ట్రెజరర్ సి హెచ్.మహేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ జి. శేఖర్ లకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం విద్యాధరపురం ఆర్టీసీ వర్క్‌షాప్ ఎదురుగా ఉన్న జెకె కరాటే అకాడమీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రజనీష్ చౌదరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ఈ అసోసియేషన్ తమ కాయ్ బాధ్యతలను నిర్వహిస్తుందని చెప్పారు. పాత సంఘమైన కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (కాప్) కోలా ప్రతాప్ సంఘాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఏపి స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్‌కు నూతన కమిటీని నియమించినట్లు తెలిపారు. కరాటేను పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీల స్థాయిలో ఆటగా గుర్తించడం జరిగిందని, రాష్ట్ర, జాతీయ ,అంతర్జాతీయ స్థాయిల్లో కరాటే పోటీలు నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు బ్రహ్మానందం, విజయకుమార్, శ్రీనివాసులు, మహేష్ బాబు, శేఖర్ మాట్లాడుతూ త్వరలోనే తమ అసోసియేషన్ రాష్ట్రంలోని 26 జిల్లాలకు సంబంధించి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కరాటే నేర్చుకునే విద్యార్థిని విద్యార్థులకు సమగ్ర శిక్షణ ఇవ్వడం ద్వారా వారిని మంచి ప్రతిభవంతులుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఇటీవల ఒంగోలులో జరిగిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచి నేషనల్‌కు ఎంపికైన కృష్ణాజిల్లాకు చెందిన పలువురు కరాటే విద్యార్థులను వారు అభినందించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎసిపి

ప్రజాశక్తి-మైలవరం: ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని మైలవరం ఎ.సి.పి యం రమేష్ అన్నారు. మథర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర అధ్యక్షురాలు కోయ సుధ అధ్యక్షత ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మథర్ థెరిస్సా ట్రస్టు గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి పద్మ మాట్లాడుతూ మహిళలకు ఆధునిక పద్ధతిలో 45 రోజుల పాటు 85మందికి ఉచితముగా శిక్షణ ఇస్తున్నామన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు దారా మాధవి, భవాని, ఉమామహేశ్వరి, భార్గవి, జ్యోతి, భారతి, మహిళలు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కంచికచర్ల: పరిటాల గ్రామంలో 68 లక్షల రూపాయలతో జల జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణానికి, అలాగే 13.5 లక్షల రూపాయల వ్యయంతో అంగన్వాడీ భవన నిర్మాణానికి సోమవారం నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి జ్యోష్ణ, వేల్పుల ప్రశాంతి, మార్త రజిని శ్రీనివాస్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

8, 9 తేదీల్లో మహిళా ఫెస్ట్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: తరుణీ తరంగాలు ఆధ్వర్యంలో ఈ నెల 8, 9 తేదీల్లో నగరంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో 5వ మహిళా ఫెస్ట్ నిర్వహించనున్నట్లు తరుణీ తరంగాలు అధ్యక్షురాలు డాక్టర్ రావి శారద తెలిపారు. గవర్నరుపేటలోని బాలోత్సవ్ భవన్‌లో సోమవారం తరుణీ తరంగాలు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శారద మాట్లాడుతూ స్త్రీ శక్తిని వెలికితీసి సమాజంలో మహిళలకు గౌరవప్రదమైన, భద్రమైన స్థానం కోసం వివిధ కార్యక్రమాలు, కళారూపాలతో ఈకార్యక్రమం ఉంటుందని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈఫెస్ట్‌లో కళాశాల విద్యార్థినులు, మహిళలు పాల్గొనవచ్చని తెలిపారు. ఇప్పటికే పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. సుమారు 20 అంశాలలో పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. చిత్రలేఖనం, తెలుగు కవితా రచన, కథా రచన, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, దేశభక్తి అభ్యుదయ గీతాలాపన, కోలాటం, వ్యాసరచన, వక్తృత్వం, వెజిటబుల్ కార్వింగ్, ఏకపాత్రాభినయం,. జానపద గీతాలాపన, లఘునాటిక ఉంటాయన్నారు. జానపద నృత్యం, శాస్త్రీయత నృత్యం, స్పాట్ స్కిట్స్ ఉంటాయని తెలిపారు. నగరంలోని అన్ని మహిళా సంఘాలు, ప్రయివేటు, ప్రభుత్వ వ్యాపార సంస్థలలోని మహిళా ఉద్యోగులతో పాటు విజయవాడ నగర పరిసర ప్రాంతాలలోని కళకాశాల విద్యార్థినులు, మహిళలు పాల్దొంటారని తెలిపారు. 8వ తేదీ ఉదయం పది గంటలకు జరిగే ప్రారంభ సభకు అతిథులుగా ప్రముఖ రచయిత్రి ఓల్గా, ఎం.ఎం. నాయక్, అమెరికా అండర్ 19 మహిళా క్రికెట్ టీమ్ కెప్టెన్ గీతిక పాల్గొంటారని తెలిపారు. 9వ తేదీ సాయంత్రం జరిగే ముగింపు కార్యక్రమానికి అతిథులుగా సిద్ధార్థ అకాడమి అధ్యక్షులు డాక్టర్ చదలవాడ సుధ, ఫ్యామిలీ అండ్ హెల్త్ కమిషనర్ జె.నివాస్, మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకరన్, ఎస్‌బిఐ డిజిఎం కె.రంగరాజన్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తరుణీ తరంగాలు ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విద్యాకన్నా, డాక్టర్ ఎస్.కల్పన, సెక్రటరీ డి.రమాదేవి, కె.స్వరూపా రాణి, కె.శ్రీదేవి, జి.జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రావి శారద తదితరులు



వైభవంగా నవదిన ప్రార్థనలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: గుణదల మేరిమాత ఉత్సవాలకు ముందుగా నిర్వహించే నవదిన ప్రార్థనలు అంరగంగ వైభవంగా జరుగుతున్నాయి. గుణదల మేరిమాత పుణ్యక్షేత్రం వద్ద సోమవారం సాయంత్రం విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు ప్రార్థనలు నిర్వహించారు. రెక్టర్ ఫాదర్ యేలేటి జయరాజు మాట్లాడుతూ గుణదల ఉత్సవాలు ఇంకా మూడు రోజులు మాత్రమే ఉండటంతో యాత్రికులు పెద్ద సంఖ్యలో వస్తారని వారికి అన్ని రకాలైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అన్ని విభాగాల అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఉత్సవాలు విజయవంతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు కతోలిక పీఠం ఫాదర్ పిడతల జోషప్, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి జయరాజు పాల్గొన్నారు.

గడువులోగా సమస్యలు పరిష్కరించాలి : విష్ణు

ప్రజాశక్తి-సింగ్‌నగర్: ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలు శాచ్యురేషన్ పద్ధతిలో జరగాలని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా రాజీవ్ నగర్లోని 278వ వార్డు సచివాలయంలో సోమవారం ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం నిర్ణీత గడువులోగా జరగాలని ఆదేశించారు. సంక్షేమ కేలండర్ పై ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు విస్తత అవగాహన కల్పించాలన్నారు. శానిటరీ సెక్రటరీ, పారిశుద్ధ్య సిబ్బంది టూర్ డైరీ ఖచ్చితంగా ఫాలో అవ్వాలని.. చెత్త సేకరణ వాహనం ప్రతి ఇంటికి వెళ్లేలా చూడాలని ఆదేశించారు. అభివద్ధి కార్యక్రమాలపై ఎమినిటీస్ సెక్రటరీ నిరంతరం పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్న క్రమంలో.. ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు స్టేటస్ ను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్-2 జోనల్ కమిషనర్ సజనా, స్థానిక కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షులు పసుపులేటి యేసు తదితరులు పాల్గొన్నారు.





బిజెపి విధానాలపై నిరసన

ప్రజాశక్తి-మైలవరం

కేంద్రంలోని బి.జె.పి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ పాలనకు నిరసనగా స్థానిక ఎస్.బి.ఐ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ మాట్లాడుతూ ప్రజల డబ్బులను అడ్డదారిలో ఎల్.ఐ.సి, ఎస్.బి.ఐ, ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా అదాని కంపెనీలలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టించి, వారి ఆర్థిక మిత్రులకు మోడీ సహాయం చేస్తున్నారని విమర్శించారు. బి.జె.పి ని దేశం నుండి తరిమికొట్టే రోజులు దగ్గరలోనే వున్నాయన్నారు.

జైనుల ఆస్పత్రి పున:ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్

కరోనా విపత్తు వల్ల నిర్వహణకు అంతరాయం కలిగి ఆగిపోయిన జైన్‌ల ఆసుపత్రి తిరిగి పునః ప్రారంభం జరిగిందని, నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని విజయవాడ పార్లమెంటు వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి పిలుపు నిచ్చారు. బ్రాహ్మణ వీధి పోస్ట్ ఆఫీస్ దగ్గర జైన్ హాస్పటల్ రాజు సోలంకి అధ్యక్షతన సోమవారం పున:ప్రారంభించారు. ఫీజు కేవలం రూ.20 మాత్రమేనని, ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల వరకు ఆస్పటల్ పనిచేస్తుందని రాజు సోలంకి వివరించారు. సామాజిక సేవా దక్పథంతో తిరిగి ప్రారంభించిన ఈ ఆసుపత్రిని కులమతాలకు అతీతంగా వినియోగించుకోవాలని కోరారు.



మైనార్టీల సంక్షేమం వైసిపితోనే సాధ్యం

ప్రజాశక్తి-వన్‌టౌన్: మైనారిటీల సంక్షేమం గురించి మాట్లాడే అర్హత టిడిపి, జనసేన పార్టీలకు లేదని వైసిపి ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ గౌస్ మొహిద్దీన్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలో ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్, ఫీజు రీయంబర్స్‌మెంట్‌తో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, చంద్రబాబు ఎందుకు మైనారిటీల అభ్యున్నతికి కషి చేయలేదని ప్రశ్నించారు. అభివద్ధి పేరుతో మసీదులకు, దర్గాలను, జెండా చెట్టులను కూల్చిన చంద్రబాబుకు మైనారిటీల గురించి మాట్లాడే అర్హతలేదన్నారు. ఈ మూడున్నర ఏళ్ల కాలంలో మైనార్టీలకు రూ.21 వేల కోట్లను జగనన్న ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు.

వివేకానంద విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక వివేకానంద స్కూల్ విద్యార్థి జిల్లా అండర్-7 ఓపెన్ చెస్ పోటీలలో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ మల్లెల శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 5వ తేదీన విజయవాడలో జరిగినటువంటి జిల్లా స్థాయి అండర్ -7 పోటీలలో తమ పాఠశాలలో చదువుతున్న యుకెజి విద్యార్థి ఆదూరి స్పర్జన్ డ్యూలాస్ అత్యంత ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానం సాధించాడన్నారు. ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ పి.రాజారెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండి రామారావు అభినందించారు.

కల్యాణ్ జ్యూయలర్స్‌లో ముహూర్త్ లాంచ్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఎం.జి.రోడ్డులోని కల్యాణ్ జ్యూయలర్స్‌లో ముహూర్త్ జ్యూయలరీని ప్రారంభించినట్లు సంస్థ ఎగ్జిక్యూటిలవ్ డైరెక్టర్ రమేష్ కళ్యాణరామన్ ఒక ప్రకటనలో తెలిపారు. షోరూమ్‌ను అత్యాధునికంగా ఆధునీకరించి వైవిధ్యభరితంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. రానున్న పెళ్లిళ్ల సందర్భంగా నూతన కలెక్షన్స్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు. ముహూర్త లాంచ్ పేరుతో వెడ్డింగ్ సేల్‌ఱు ప్రారంభించామని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బంగారు ఆభరణాలను అందించంలో నాణ్యతతో పాటు మంచి సేవలను అందిస్తున్నామని తెలిపారు.



కనబడుటలేదు

గాజుల నరసింహారావు, వయసు సుమారు 70 సంవత్సరాలు, కోడూరు మండలం, లింగారెడ్డిపాలెం గ్రామపంచాయతీ, జరుగువానిపాలెం గ్రామం ప్లాస్టిక్ కుర్చీ సపోర్ట్ చేసుకుని నడుస్తూ ఉంటాడు. నాలుగు నెలల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడు ఎవరికైనా కనిపిస్తే మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కానీ ఈ **ఫోన్ నెంబర్ కు 9542137491** కానీ సమాచారం అందించవలసిందిగా కోరుతున్నాం.